విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 09, అక్టోబర్ 2023

అక్రమాలకు పాల్పడుతున్న అగ్రసేని...

సహకరించిన అధికారుల వాటా ఎంత ?

అక్రమాలపై ప్రత్యేక కమిటీతో దర్యాప్తు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు డిమాండ్

పాణ్యం-విశాలాంధ్ర : మండల పరిధిలోని కౌలూరు గ్రామంలో తిరుమలగిరి గ్రీన్ సిటీ అగ్రశ్రేణి సంస్థ యజమాని బీకే సింగ్ వివిధ సర్వే నెంబర్లలో 49 ఎకరాల్లో వెంచర్ ఏర్పాటు చేసి కోట్లాది రూపాయల ఘటిస్తున్నారు. అయితే ఇతనికి ఉన్న వివిధ సర్వే నెంబర్లలో 45 ఎకరాలు రికార్డు పరంగా మాత్రమే అతనికి వర్తిస్తున్నది. మిగిలిన వివిధ సర్వే నెంబర్లలో సుమారు నాలుగెకరాలు జుర్రాగువాగు పోరంబోకు,ప్రభుత్వ భూములుగా రికార్డులలో ఉన్నాయి. గతంలో ఈ విషయంపై వివిధ ప్రజా సంఘాలు పత్రికలలో బికె సింగ్ అక్రమాలపై గల మెత్తింది. అయినాసరే నాటి నుండి నేటి వరకు ఆసంస్థపై అధికారులు విచారణ,పర్యవేక్షణ చేయకుండా ఉండడంలో ఆంతర్యం ఏంటో అర్థం కాని పరిస్థితి. ఈ విషయంలో తిరుమలగిరి గ్రీన్‌సిటీ అగ్రశ్రేణి సంస్థ అధికారులకు భారీ మొత్తంలో మామూలు ముట్టడమే ఇందుకు నిదర్శనమా ? ముడుపులు ముట్టడంలో ఆసంస్థపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెను కంజ వేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏడాది క్రితం నిశ్శబ్దంగా ఉన్న ఈసంస్థ ప్రస్తుతం వెంచర్లలో ప్లాట్లను అమ్ముకుంటూ కోట్లు గడిస్తూ తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగించడం శోచనీయం. ఈ విషయంపై ఆదివారం సీపీఐ జిల్లాకార్యదర్శి రంగనాయుడు ఆధ్వర్యంలో సీపీఐ నాయకులతో కలిసి ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించారు. ఈసందర్భంగా రంగనాయుడు విలేకరులతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా తిరుమలగిరి గ్రీన్‌సిటీ అగ్రశ్రేణి సంస్థ యజమాని బీకేసింగ్ ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమాలకు పాల్పడుతున్న మండల అధికారులకు చలనం ఎందుకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించి సొమ్ము చేసుకుంటున్న బికే సింగ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాఅధికారులు దృష్టి సారించక పోతే సీపీఐ ఆధ్వర్యంలో వెంచర్లో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసి,జెండాలు పాతి పేదలకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మోటార్ రాముడు, ప్రసాద్, ధనుంజయుడు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లాసమితి సభ్యులు శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకులు ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్య ప్రతాప్, సీపీఐ నాయకులు బాలకృష్ణ, భాషా తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఆత్మకూరు ఆర్డీవో దాస్ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి విధుల నుంచి తొలగించాలని, అవినీతిని ప్రశ్నించిన సీపీఐ నాయకులకు బెదిరింపులు మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పేర్కొన్నారు. ఆత్మకూరు ఆర్డీవో అవినీతిపై ప్రజాదర్బార్లో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. దాసు అవినీతికి హద్దు లేదని ఆయన అవినీతిని ప్రశ్నించిన సీపీఐ నాయకులపై ఫోన్లో బెదిరించడం దారుణమన్నారు. ఇలాంటి అవినీతి అధికారిపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నంద్యాల సీపీఐ కార్యాలయంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫ్రక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మోటా. రాముడు, పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ ఆత్మకూరు ఆర్డీవో మురియం దాసు తన కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులపై ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చేతివాటం చూపించి దొంగ దారిలో అక్రమంగా ఖాళీ పోస్టులకు లక్షల రూపాయలు తీసుకొని భర్తీ చేసి నియమించడం జరిగిందని, ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ఏ విధంగా వారిని నియమిస్తారని మండిపడ్డారు. అవినీతిని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడితే ఎవరూ భయపడరని, అవినీతిపై ప్రజాదర్బార్ లో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి సమగ్ర విచారణ జరిపేంతవరకు ఆందోళన నిర్వహిస్తామన్నారు.

బొగ్గులైన్ వాసులకు నివాసయోగ్యం కాని స్థలం

నోటీసులివ్వకుండా ఇళ్లను కూలగొట్టిన అధికారులపై కోర్టుకు

హైకోర్టు నుండి స్టే తెచ్చిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం బొగ్గు లైన్ వాసులకు నివాసయోగ్యం కాని స్థలమిచ్చి ఇళ్లను కూలగొట్టడంతో మాజీమంత్రి భూమా అఖిలప్రియ వారికి హైకోర్టు నుండి స్టే తెచ్చారు. ఈసందర్భంగా ఆది వారం భూమా అఖిలప్రియ కార్యాలయంలో ప్రము ఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ నాయకులు తులసిరెడ్డితో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. భూమా అఖిలప్రియ మాట్లాడుతూ బొగ్గులైన్ ప్రాంతంలో ఎలాంటి ముందస్తు నోటీసులివ్వకుండా ఇళ్లను కూలగొట్టారని, కేవలం రోడ్ల వెడల్పు పేరుతో అధికారులు తెల్లవారు జామున హంగామా సృష్టించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవి పట్టణ అభివృద్ధి అంటూ నాటకాలు ఆడుతున్నారని, కుందూనది సమీపంలో ఎలా నివసిస్తారని ఆమె ప్రశ్నించారు. ఎంపీ పోచాకు చెందిన ఆసుపత్రి, ఎమ్మెల్యే శిల్పా రవికి చెందిన స్థలాల రేట్లు పెంచుకునేందుకే దురుద్దేశంతో హడావుడి సృష్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. సురక్షిత ప్రాంతమయితే ఎమ్మెల్యే తాను ఇల్లు కట్టుకొని నివసించాలని డిమాండ్ చేశారు. రైతులు ఇచ్చిన పొలాలను ఎలా నివాసయోగ్యంగా ఇల్లు కట్టిస్తారని ఆమె నిలదీశారు. రక్షణగోడ కోసం రూ.100 కోట్లు మంజూరైతే గోడ కట్టలేక డబ్బులు వెనక్కి వెళ్లాయని ఆరోపించారు.ఎవరైనా అక్కడ పట్టాలిస్తారా ? నివాసాలుంటారా అని ప్రశ్నించారు. శిల్పా కుటుంబానికి నిజంగా పేద ప్రజలపై ప్రేమ, అభిమానం వుంటే బొగ్గులైన్ ప్రజలకు రైతునగర్‌లో ఉన్న మీ30 ఎకరాల్లో వారికి స్థలాలు కేటాయిస్తే మీరు నిజమైన నాయకులని ఒప్పుకుంటానన్నారు. నోటీసులు లేకుండా బొగ్గులైన్ లో కూలగొట్టిన మూడు శాఖల అధికారులపై కోర్టులో కేసులు వేస్తామని భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. న్యాయవాది తులసిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసు యంత్రాగం ఇళ్లను పడగొట్టిందని హైకోర్టులో రిట్ దాఖలు చేయగా, ఆర్డర్ నెం.26299 హైకోర్టు యధావిధిగా ఉంచాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. మున్సిపాలిటీ నష్ట పరిహారం చెల్లించాలని పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులపై హైకోర్టులో మరో పిల్ వేస్తామన్నారు.

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ భారీ ర్యాలీ ఉద్రిక్తత

మాజీమంత్రి అఖిల ప్రియను అడ్డుకున్న సీఐ

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. భూమా నివాసం నుంచి అఖిలప్రియ ఆధ్వర్యంలో పాత బస్టాండ్, తహసీల్దార్ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణ పోలీసు స్టేషన్‌కు చేరుకున్న భూమా అఖిలప్రియ, ఆమె భర్త భార్గవరామ్ నాయుడు, కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులను నిరసిస్తూ పోలీసులకు వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించారు. సీఐ రమేష్‌బాబు ఆమె ను స్టేషన్ ప్రాంగణం లోకి రాకముందే అడ్డుకున్నారు. మహిళలు ఫిర్యాదు ఇచ్చేందుకు వస్తే అడ్డుకోవడం ఎంతవరకు సభవని అఖిల ప్రియ సిఐతో అన్నారు. కార్యకర్తలతో తరలివచ్చి వినతిపత్రం ఇస్తామనడం పద్ధతి కాదంటూ లోపలికి వచ్చేందుకు సీఐ నిరాకరించారు. ఈదశలో కార్యకర్తలు నినాదాలు చేయడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. కనీసం తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తామని టీడీపీ నాయకులు అనడంతో సీఐ పరిమిత సంఖ్యలో కార్యకర్తలను లోపలికి అనుమతి ఇచ్చారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎవరు లేకపోవడంతో అధికారులకు పోస్టు ద్వారా పంపించేందుకు అఖిలప్రియ సిద్ధమయ్యారు.కార్యక్రమంలోఉమ్మడి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవ రాయుడు, చాగలమరి మాజీసర్పంచ్ అన్సర్‌భాష, సల్లా నాగరాజు, బషీర్, మాజీ కౌన్సిలర్ రమీజా, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ లోకి బస్సుల రాకపోకలు

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

విశాలాంధ్ర- ప్యాపిలి : నత్తనడక సాగుతున్న బస్టాండ్ పనులు, ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు అనే శీర్షికన ఈనెల 7న విశాలాంధ్ర దినపత్రికలో కథనం వెలువడింది. స్పందించిన ఆర్టీసీ అధికారులు మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి ప్యాపిలి బస్టాండ్‌లోకి ఆదివారం నుంచి బస్సుల రాక పోకలు సాగేలా చర్యలు చేపట్టడం జరిగింది.దీంతో బస్టాండులోకి బస్సుల రాకపోకలు సాగుతున్నాయి.ప్రయాణికులు,బస్టాండ్‌లోని చిరువ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆర్టీసీ అధికారులు ప్రయాణీకుల సౌకర్యార్థం బస్టాండ్‌లో కుర్చీలు ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు, ప్రజలు కోరారు.

దేశానికే ఆదర్శం ..రైతు భరోసా కేంద్రాలు

విశాలాంధ్ర ఆత్మకూరు రూరల్ : మండల పరిధి లోని కురుకుందా, కొట్టాలచెరువు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన వైయస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతుల కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సూచనలు, సలహాలు సంబంధించిన విషయాలకు తోడ్పడుగా ఉంటుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు శివశంకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి , ఆత్మకూరు టౌన్ పార్టీ అధ్యక్షులు సయ్యద్‌మీర్, సర్పంచ్ నాగలక్ష్మి, ఎంపీటీసీరాజ్యలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, సింగల్ విండో చైర్మన్ సురేష్, మున్సిపల్ కౌన్సిలర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని నేలంపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది.కాలనీ లోని మంచినీటి బోరు మరమత్తులకు గురై నీటిఎద్దడి నెలకొంది. గతవారం రోజులుగా నీరు రాక పోవటంతో ఎస్సీ కాలనీ వాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు.అధికారులు స్పందించి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

15 నుండే దేవీ శరన్నవరాత్రులు

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరంలో వెలిసిన శ్రీచౌడేశ్వరిదేవి శరన్నవరాత్ర మహోత్సవ వేడుకలు ఈనెల 15 నుండి 24వ వరకు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రామానుజన్ ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు 15న ఆదివారం శైలపుత్రి అలంకరణ, 16న బ్రహ్మచారిణిగానూ, 17న చంద్రఘంట, 18న కుసుమాండ , 19నస్కందమాత, 20న కాత్యాయని గానూ, 21 న కాలరాత్రి, 22న మహాగౌరీ, 23న సిద్ధిదాత్రి, 24న చౌడేశ్వదేవి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

10లోగా రైతులు ఈకేవైసీ చేయికోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాల్లో ఖరీఫ్‌లో పంటలు సాగుచేసిన రైతులు తప్పనిసరిగా ఈనెల 10 లోపు ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని జ్యోతి తెలిపారు. మండల వ్యాప్తంగా ఖరీఫ్ కాలానికి సంబంధించి 3,000 మంది రైతులు పంట చేయించుకున్నారని,అందులో 2,060 మంది మాత్రమే ఈకేవైసీ చేయించుకున్నారన్నారు. మిగిలిన 940 మంది రైతులు తప్పనిసరిగా ఈనెల 10వ తేదీ లోపు ఈ కేవైసీ చేయించుకోవాలని లేదంటే పంటబీమా, మద్దతుధర, పంట నష్టపరిహారం తదితర పథకాలు వారికి వర్తించమన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బనగానపల్లె : మండల పరిధిలోని యన్నకల గ్రామంలో ఆచారి సూరయ్య (50) విద్యుత్ శాఖతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈయన స్వస్థలం సంక లాపురం.కాగా ఆదివారం ఉదయం యన్నకలలో రేకుల షెడ్డు బిగిస్తుండగా కరెంట్ లైన్ మెడకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసు కున్న ఎస్ఐ రామిరెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తు న్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

లయన్స్ క్లబ్ సహకారం మరువలేనిది

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అయ్యలూరు మెట్టవద్ద నవజీవన్ బధిరుల పాఠశాల కు అంతర్జాతీయ లయన్స్ సేవా దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ సభ్యులు సుబ్బారావు, గౌరీనాథ్‌ల సౌజన్యంతో క్రీడా పరికరాలు అందజేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు పీవీ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, నవజీవన్ బధిరుల పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ మర్రెడ్డి, సిస్టర్ తంగం, లయన్స్ క్లబ్ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.రవికృష్ణ మాట్లాడుతూ బధిర విద్యార్థులు తమ లోపాన్ని అధిగమించి క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదలతో కృషిచేస్తే గొప్ప వ్యక్తులు కావడానికి అవకాశం ఉందన్నారు. ఆదిశలో విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు వారికి అండగా నిలబడతాయన్నారు. విద్యార్థులకు ఐఎంఏ హెల్త్ కార్డులు అందజేస్తామన్నారు.విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యుడు చంద్రశేఖర్ బిస్కెట్ ప్యాకెట్లు, చిక్కి ప్యాకెట్లను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం పద్మావతి, నిర్వాహకులు భాస్కర్, రాజశేఖర్ ఇతర అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర -డోన్ రూరల్ : అధికార వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి దాదాపు 30 కుటుంబాలు చేరాయి. ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిరాహారదీక్ష శిబిరం వద్ద మండలంలోని ధర్మవరంనుండి 30 కుటుంబాల వారు చేరినట్లు సుబ్బారెడ్డి తెలిపారు. ధర్మవరం గ్రామానికి చెందిన ఎస్వీ సుబ్బారెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. ఈసదర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి లేకనిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ప్రజలు ఇబ్బందిలకు గురవుతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గం నుండి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డిని తప్పక గెలిపిం చు కుంటామని టీడీపీ కార్యకర్తలు అన్నారు. అనంతరం వైసీపీని వీడి టీడీపీలోకి చేరిన ఎస్వీ సుబ్బా రెడ్డి, శిరివెళ్ళ శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మల్లారెడ్డి, వీరారెడ్డి, జయ రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, ధశరథరామరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, హుశేన్‌రెడ్డి, రమణారెడ్డి, మహేంద్రరెడ్డి, ఆచారి కృష్ణ, కొండారెడ్డి, రామాంజినేయులు, సురేంద్ర గౌడ్, శ్రీను, రాజు, విక్రమ్, మల్లి, రాజేంద్ర తదితరులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మొక్కవోని రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - నంద్యాల : చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి. తహసీల్దారు కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షలు ఆదివారంతో 26వ రోజుకు చేరుకున్నాయి. నియోజకవర్గ కుమ్మరి శాలివాహన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్షకు దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ సైకో సిఎం పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లి పోయిందని, వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ఎండగట్టిన వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్‌లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శాలివాహన సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీదేవి, గురునాథ్, నాగభూషణం, పట్నం రాముడు, లక్ష్మన్న, బజారప్ప, తులసిరాముడు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలు భూములు జాగ్రత్త

విశాలాంధ్ర - బనగానపల్లె : మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక పార్టీ కార్యాలయంలో సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం టీడీపీ రైతు సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై దీక్షలకు సంఘీభావం తెలిపారు.దీక్షలకు ముఖ్యఅతిథిగా బీసీ ఇందిరమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఇప్పటివరకు ప్రభుత్వం నిరూపించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుల ప్రభుత్వమని చెబుతూ రైతులను నిట్టనిలువునా ముచ్చారన్నారు.రీ-సర్వే పేరుతో రైతుల భూములు తగ్గించడమే కాక రైతుల భూములను తాకట్టు పెట్టడానికి కూడా ఈ ప్రభుత్వం వెనకాడడం లేదని, ప్రతి రైతు ప్రతినెల మీ భూమి అడంగలును, 1(బి),మీ సర్వే నెంబర్లు, మీ పేరు మీద ఉన్నాయో లేవో తరచూ తనిఖీ చేసుకోవాలని ఆమె సూచించారు. సాయంత్రం నిమ్మరసం ఇచ్చి సామూహిక నిరాహార దీక్ష విరమింప చేశారు.

బి.డి.ఎస్ మృతికి సంతాపం

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె శాఖ గ్రంధాలయం నందు పుస్తక నిక్షిప్త కేంద్రాల కార్యనిర్వాకుల ద్వారా 'స్వచ్ఛ గ్రంథాలయం 'కార్యక్రమ గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలోనిర్వహించడమైనది. ఈ కార్యక్రమం అనంతరం ఇల్లూరు కొత్తపేట బీ.డీ.సీ.గా పనిచేస్తున్న కార్యనిర్వాహకుడు వై మదన్మోహన్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందారు. అందుకు సంతాప సూచకంగా 2 నిమిషాల పాటు మౌనం పాటించి వారి ఆత్మకుశాంతి చేకూరాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యా యుడు రాములు, కోవెలకుంట్ల గ్రంథాలయ అధికారి పి. రాఘవ రెడ్డి, బీ.డీ.సీ కార్యనిర్వహకులు మరియు తదితర పాఠకులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వానం

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని ఈ నెల 28న మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా శ్రీమహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆత్మకూరు మహర్షి వాల్మీకి సంఘ సభ్యులు, ప్రముఖులు అందజేశారు.ఈకార్యక్రమంలో ఆదిత్య కాలేజీ కరస్పాండెంట్ భాస్కర్ నాయుడు, దీపా కాలేజ్ కరస్పాండెంట్ వెంకటరమణ, 21వ వార్డు కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ, 22వ వార్డు కౌన్సిలర్ బోయ పార్వతి, వాల్మీకి ప్రముఖులు, పాల శివ, సభ్యులు పాల్గొన్నారు.

చరవాణుల అందజేత

విశాలాంధ్ర - నంద్యాల: జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం మొబైల్ రికవరీ మేళా కార్యక్రమం నిర్వహించారు. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు రేంజ్ డిఐజీ సెంథిల్ కుమార్ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. ఈ మొబైల్‌లను జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి బాధితులకు అప్పగించామన్నారు. వీటి విలువ సుమారు రూ.86,57,000లు మొబైల్ ఫోన్ పోతే 91211 01107 అనే నెంబర్‌కు హాయ్ అని ఎస్ఎంఎస్ చేసిన ఒక లింక్ వస్తుందని, ఆ లింకును క్లిక్ చేసి సెల్ ఫోన్ పోగోట్టుకున్న మొబైల్ ఫోన్ వివరాలు నమోదు చేయాలని, ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా సెల్ ఫోన్ రికవరీ చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. అతి తక్కువ సమయంలో ఇటీవల వివిధ రాష్ట్రాల నుండి రికవరీ చేసిన 847 మొబైల్ ఫోన్లను మొదటి విడతగా బాధితులకు అందజేశామని, రెండోసారి చాట్ బాట్ సేవలతో సాంకేతిక పరిజ్ఞానంతో 510 సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు ఇచ్చామన్నారు.

పాలేగార్ల వారసత్వ హక్కులు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - అవుకు : రాష్ట్రంలో ని వివిధ ప్రాంతాలలో మనుగడ సాగిస్తున్న రాజవంశీకులకు, పాలేగార్లకు, జాగీరదార్లకు బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో థామస్ మన్రో కల్పించిన వారసత్వ హక్కులను పునరుద్ధరించాలని ఏపీ పాలేగార్ల వారసుల సంఘం అధ్యక్షుడు కేశవులు నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవుకులోని రాజ వంశీకుల గృహంలో ఆదివారం రాజవంశీకులు నంద్యాల రామకృష్ణరాజు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేగార్, రాజవంశీకులకు గతంలో వస్తున్న పెన్షను గత ప్రభుత్వాలు రద్దు చేశాయని, ఇప్పటికీ కొంతమందికి నామ మాత్రంగా పెన్షన్ వేస్తోందని దీనిని అందరికి పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అవు కు చెరువును తమ వంశీకులైన తిమ్మ రాజు నిర్మించారని..ఆ చెరువు కాస్త రిజర్వాయర్‌గా రూపొందిందని రిజర్వాయ ర్ కు తిమ్మరాజు పేరు పెట్టడం, అక్కడే మ్యూజియం ఏర్పాటు చేసి మైలవరం డ్యాం మ్యూజియంకు తాము ఇచ్చిన ఆయుదాలను తరలించి సందర్శకుల కోసం ఉంచాలని కోరారు. శిధిలావస్థలోని కోటలు,బురుజులను ప్రభుత్వ వారసత్వ కట్టడాలుగా ప్రక టించి సంరక్షించాలని కోరారు. సమా వేశంలో పాలేగార్ల సభ్యులు పాల్గొన్నారు.

బాబుకు మద్దతుగా.. రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను నిరసిస్తూ చేపట్టిన దీక్షలు ఆదివారంతో 26వ రోజుకు చేరుకున్నాయి.శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో 26వ రోజు భారీగా రిలే నిరాహార దీక్షను పార్టీ శ్రేణులు సుబ్బా రాజు, రామకృష్ణ, అన్వర్‌ఖాన్, పెద్దన్న, నబీ రసూల్, సుబ్రమణ్యం శెట్టి, నాగరాజునాయక్, జియా ఉల్లా, నబీ రసూల్, మల్లికార్జున, నరసింహ, ప్రసాద్, సుదర్శన్, మోహన్ రెడ్డి, శ్రీను, ఫక్రుద్దిన్ తదితరులు చేపట్టారు. వీరికి నాయకులు వంగాల శివరామిరెడ్డి, యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, రాజారెడ్డి, అబ్దుల్లాపురం బాషా, శ్రీధర్‌రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాగుర్ ఖాన్, రహంతులా, న్యామతుల్లా, రామూర్తి, రమేష్ గౌడ్, రవీంద్రా, సతీష్ బాబు సంఘీభావం తెలిపారు.

ప్రాజెక్టు పనులతో దెబ్బతింటున్న రోడ్లు

విశాలాంధ్ర- వెలుగోడు : గత కొన్నేళ్లుగా నంద్యాల కు నీటిని అందించే ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయి. కోట్లాది రూపాయల ఖర్చుతో వెలుగోడు లో చేపడుతున్న నీటి ప్రాజెక్టు పనుల పేరుతో ఆత్మకూరు రహదారి ప్రక్కన ఉన్న సిమెంట్ రోడ్లు ను కట్ చేసి గుంతలు తీస్తున్నారు. గుంతలో పైపులు వేసిన తర్వాత ఇష్టానుసారంగా పూడ్చి వేస్తున్నారు. పట్టణంలో ని బస్టాండు వద్ద , పోలీస్‌స్టేషన్ వద్ద , జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సిమెంట్ రోడ్లను కట్ చేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద మాత్రమే సిమెంట్ సరి చేశారు. బస్టాండ్ కు వెళ్లే దారి మొదట్లో సిమెంట్ రోడ్డు వేయలేదు.అడ్డదిడ్డంగా పూడ్చి వదిలేశారు.అక్కడ గుంత ఏర్పడింది. అలాగే వేంపెంట రోడ్డు మొదట్లో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కూడా అడ్డదిడ్డంగా పూడ్చి అలాగే వదిలేశారు. రోడ్ల మధ్యలో వేసిన స్పీడ్ బ్రేకర్లు కూడా దెబ్బతిన్నాయి. కాంట్రాక్టరు ఈ విదంగా రోడ్ల ను నాశనము చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయం. జిల్లా కలెక్టర్ సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

పనిచేయని సర్వర్ - పబ్లిక్ పరేసన్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రేషన్ బియ్యం పంపిణీకి అంతర్జాల సమస్య కార్డు దారులకు శాపంగా మారిందని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు.గత రెండు రోజులుగా సర్వర్ సేవలు నిలిచిపోయాయని ఎండియులు సమాధానం చెబుతుండడంతో కార్డుదారులు రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రేషన్ వాహనాలకు సంబంధించిన స్కానర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా సర్వర్ పనిచేయలేదని ఎండియులు తెలిపారు. ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా ప్రతినెలా 1 నుంచి బియ్యం పంపిణీ జరగాల్సి ఉండగా గతవారం పనిచేసిందని, తర్వత మోరాయించి 10 నిమిషాలకు ఒకసారి మొండికేయడంతో ప్రజా ప్రతినిధులు పట్టించుకోరు.అధికారులు స్పందించరు అని కార్డు దారులు విమర్శిస్తున్నారు. సర్వర్ పని చేయక పోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ రోజంతా పడిగాపులు కాస్తున్నట్లు తెలిపారు. రేసన్ పంపిణీ మొండికేసిన సర్వర్ గురించి పౌరసరఫరాలశాఖ అధికారులకు ఫిర్యాదు చెద్దామంటే అందుబాటులో ఉండరని కార్డు దారులు తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పౌర సరఫరా అధికారులు స్పందించి రేసన్ బియ్యం సక్రమంగా సకాలంలో పంపిణి జరిగేలా చర్యలు తీసుకోవాలని కార్డు దారులు కోరుతున్నారు.

కోలుకోలేక యువకుడు మృతి

విశాలాంధ్ర - వెలుగోడు : మండల కేంద్రమైన వెలుగోడులో మహేష్ వెల్డింగ్ షాప్‌లో పనిచేస్తున్న శ్రీనివాసులు(40) గతనెల 19న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. వికలాంగుల స్కూల్ వద్ద బోలారా వాహనం ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో వెల్డింగ్ షాప్ యజమాని మహేష్, శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డారు. మహేష్ కూడా తీవ్రంగా గాయపడి ఇంకా చికిత్స పొందుతున్నారు. మృతి చెందిన శ్రీనుకు ఇద్దరు కుమారులు , కుమార్తె ఉన్నారు.

E-Procurement Tender Notice

Dhone Municipality, Poola Bazar, Dhone
Telephone No.08516-223281
e-mail Id: mc.dhone @cdma.gov.in

E-tender
Tender Notification No:-Tender Notice No.02-NON Plan Grants-2008-09/E1/2023-24, Dt.07/10/2023 of Dhone Municipality.

Name of the Grant	Non plan Grants -2008-09/E1/2023-24	
No.of Works	Construction of New Municipal Office Building Procurement of Furniture in meeting Hall, councilors Room Commissioners Room& Variours Sections in New Municipal Office Building For Dhone Municipality Under Non-Plan Grants 2008-09	
Last Date and Time of receipt of Tenders	26.10.2023	Time:04.:30 P.M.

E tender web site :https://tender.apeprocurement.gov.in
E Mail ID for Clarification communication : mc.dhone@cdma.gov.in
Note : Any addendum /corruigendum/bid clarifications /time Extension shall be issued on the wedsite only. No separate press Notification shall be issued.
Contact Nos. 9949588370 & 9949588372.

(R.venkata RamiReddy), Commissioner, Dhone Municipilaty

తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టండి - పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర- పత్తికొండ: కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఏ పీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ స్థాయి ఆఫీస్ బేరర్స్ సమావేశం అధ్యక్షులు ఎం.కారన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా పి.రామచంద్రయ్య మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సరైన వర్షాలు లేక రైతులు సాగుచేసిన ప్రధాన పంటలన్నీ ఎండిపోయి, తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు.జిల్లాస్థాయి,వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.40 వేల నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. పంట పెట్టుబడికి రైతులు బ్యాంకుల్లో తీసుకున్న అన్ని రకాల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రబీసీజన్‌లో పంటలు సాగు చేసుకునేందుకు 90 శాతం రాయితీతో విత్తనాలు, ఎరువులను పంపిణీ చేయాలన్నారు.సమావేశంలో ఏపీ రైతుసంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్దఈరన్న, సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, మద్దికేర మండల కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, రైతుసంఘం నాయకులు హనుమప్ప, ఉమాపతి, పులికొండ, మాదన్న, గుండుభాష, వెంకటరామిరెడ్డి, నాగిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని కార్మికుల హక్కులు కాలరాస్తున్నారు

విశాలాంధ్ర-కర్నూలుసిటీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతదేశ కార్మిక వర్గం అశేష త్యాగాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను పెట్టుబడి, కార్పొరేట్లకు అనుకూలంగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప విమర్శించారు. ఆదివారం కర్నూలులోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో అజయ్‌బాబు అధ్యక్షతన జిల్లాసమితి సమావేశం జరిగింది. ఈసందర్భంగా మునెప్ప, జిల్లా ఉపప్రధాన కార్యదర్శి కృష్ణయ్యలు మాట్లాడుతూ న్యూ పైపులైన్ పాలసీ విధానంతో ప్రైవేటు వ్యక్తు లకు అప్పజెప్పడం ద్వారా దేశ సంపాదన కొల్లగొడు తున్నారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు, కాంట్రాక్ట్ కార్మికుల ను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేసేటువంటి ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం లాంటి స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చి విఫలం చెందిందని ఆయన ధ్వజ మెత్తా రు. రాష్ట్రంలోని వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు, ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు, అంగన్వాడీలకు తెలంగాణ కంటే మెరుగైన జీతాలు,కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26,27,28 తేదీల్లో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్, చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ నెల 31వ తేదీ 104 వ ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోని అడ్డాలలో కార్మికులతో కలిసి జెండాలు ఎగురవేసి పెద్దఎత్తున ప్రదర్శనలు సభలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, రామాంజనేయులు శివ, ఎంకన్న భీమేష్, రాముడు, మాధవస్వామి, ఏసన్న, వీరేశ్ వెంకటేష్, రామాంజనేయులు,కృష్ణారెడ్డి, రాము, నల్లన్న కృష్ణా, రేణుక, రాము నాయక్ లు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్‌లోకి బంగారుపేట యువకులు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : కర్నూలులోని బంగారు పేటకు చెందిన 30 మంది యువకులు ఏఐవైఎఫ్ లో చేరారు. ఆదివారం బంగారుపేట శాఖ కార్యాలయంలోబాబయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.కారుమంచిలు మాట్లాడారు.దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ ఎన్నికల హామీలో భాగంగా యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, 9 ఏళ్ల పూర్తవుతున్నప్పటికీ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ అజెండాను దేశంలో అమలు చేస్తున్న నరేంద్ర మోడీకి 2024 ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని, ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని యువత ఆందోళన చేస్తున్న ప్రభుత్వానికి చలనం లేదన్నారు. సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి మహేష్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, నాయకులు కృష్ణ మహేష్.చిన్న రామాంజనేయులు ఆధ్వర్యంలో బంగారుపేట నూతన శాఖ ఏర్పాటు చేశారు. కమిటీ మెంబర్స్ గా తొమ్మిది మందిని ఎన్నుకోవడం జరిగింది. బంగారు పేట శాఖ కార్యదర్శిగా రాజశేఖర్ అధ్యక్షులుగా మహేష్ ఉపాధ్యక్షులుగా బాబ్జి, ఆటో భాష సహాయ కార్యదర్శులుగా శివ. గిరి ట్రెజరర్ గా భరత్ బాబు కమిటీ మెంబర్స్ గా అయ్య స్వామి భాస్కర్, మధు రంగస్వామి తదితరులను కమిటీ మెంబర్స్ గా ఎన్నుకోవడం జరిగినది.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: ఓర్వకల్ మండలం ఉప్పలపాడు గ్రామంలో ఉపాధ్యాయుడిగా ఉంటూ విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ విద్యార్థులను కామహేలీలకు ఉపయోగించుకుంటూ బడి అంటేనే భయం చూపించినటువంటి ఉపాధ్యాయులు అంటేనే చిన్నతర చేసినటువంటి కీచక ఉపాధ్యాయుడు జి రాంబాబును వెంటనే సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఆయన మాట్లాడుతూ ఓర్వకల్లు ఎంఈఓ.2 గా ఉన్నటువంటి ఓంకార్ ఇప్పటివరకు ఎందుకు అతని మీద చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయ వృత్తిని అడ్డం పెట్టుకొని అతనిలో ఉన్నటువంటి కామ క్రీడలను బయటికి చూపిస్తున్న కీచక ఉపాధ్యాయుడు అయినటువంటి రాంబాబును గ్రామస్తులు మొత్తం గ్రామం నుంచి వెలివేసిన ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. రాంబాబు గతంలో తడకనపల్లి, కొంగనపాడు,కంపమల్ల, కోవెలకుంట్ల, ఇలా అనేక చోట్ల పని చేస్తూ అతనీ లో ఉన్నటువంటి వక్ర బుద్ధులను కూడా బయట పెట్టుకున్నాడని ఇది ఏమని ప్రశ్నిస్తే ప్రశ్నించినటువంటి వాళ్ళ మీద రౌడీల తోటి దాడులు చేపిన వ్యక్తి అంటూ అటువంటి వ్యక్తి ఉపాధ్యాయ వృత్తికే కలంకమని ఆయన చెప్పారు.ఇప్పటికైనా వెంటనే రాంబాబును సస్పెండ్ చేయాలని లేకపోతే అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డిఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అవసరమైతే ఎస్పీ కూడా కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు వెంకటేష్, నగర ఉపాధ్యక్షుడు బన్నీ, నాయకులు రాజశేఖర్,శివరాజ్ లు పాల్గొన్నారు.

మూడో 'సారీ' కరువే..కుదేలవుతున్న రైతన్న

విశాలాంధ్ర-దేవనకొండ : గత రెండేళ్లు మరలా ఈ ఏడాదీ పుడమిపుత్రునికి నష్టాలే మిగులుతున్నాయి. మండలంలోని దాదాపు 44 గ్రామాలలో 75 వేల ఎకరాలలో రైతుల సాగు చేస్తే రైతన్నలు ఆశల జూదంలో ఘట్టేకేది కొంతలో కొంత తప్ప మిగతా రైతన్నల పరిస్థితి దారుణంగా ఉంది.మండలంలో అధికంగా పత్తి, వేరుశెనగ, ఆముదం, కంది పంటలను సాగు చేశారు.ఈ ఖరీఫ్ మొదట్లోనే పత్తివిత్తనాలను ఒకటికి మూడుసార్లు విత్తారు. సంపూర్ణంగా మొలకలు రాకపోవడంతో చాలా హెక్టార్లలో పత్తి పంటనే తొలగించేశారు. ఉన్నపంటను కాపాడుకోవడాని ఇబ్బందుల ఒకట్రైతే వాతావరణంలో పెను మార్పులతో పంటలు తెగుళ్ళ బారిన పడ్డాయి.వస్తాయి అనుకున్న పంటలు సైతం దిగుబడులు ఆశించినంతగా రాలేదని రైతులు వాపోతున్నారు. మండలంలోని బేతపల్లి, బంటుపల్లి, గుడిమిరాళ్ళ, గుండ్లకొండ, నేలతలమర్రి ప్రాంతాలలో పత్తి మొక్కల ఎదుగుదల లేక పంటకు పెట్టిన పెట్టుబడులు సైతం కష్టంగానే ఉందని రైతులు దిగాలు పడుతున్నారు.మూడేళ్ళుగా ఆ గ్రామాల్లో పంటలు దిగుబడులు రాక అప్పుల బారం ఏడాదికేడాది పెరిగిపోతుందంటున్నారు.ప్రభుత్వం మాత్రం రైతులను ఆదుకోవడంలో విఫలమైన్నట్లు గతేడాది వేరుశెనగకి ఎకరానికి రూ. వెయ్యి పరిహారమే ఉదాహరణ అంటున్నారు.మండలంలో గత రెండేళ్లలో 80 శాతం రైతులు నష్టాల బారిన పడితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులతోపాటు, వేడిమి సైతంతో దాదాపు పంటలు మొత్తం నష్టపోయిన్నట్లు రైతులు తెలుపుతున్నారు.అక్టోబర్‌లోనే

వేసవిని తలపించేలా ఏండలు ఉండటంతో ఆశల జూదం ఆవిరైన్నట్లు రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

విశాలాంధ్ర- కోడుమూరు: కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయ కూలీలు,కార్మికుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాడుదామని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ లు వ్యవసాయరంగ కార్మికులకు పిలుపు నిచ్చారు. ఆదివారం వ్యవసాయ కార్మికురాలు కాటెన్నగారి లక్ష్మీదేవి అధ్యక్షతన పట్టణలోని స్థానిక సాయిబాబా ఆలయం వెనుకనున్న డిపెప్ పాఠశాల ఆవరణలో పట్టణంలోని గిడ్డయ్యకట్ట, కొమ్మసానిగేరి, కోటవీది తదితర కాలనీలకు చెందిన ఉపాధి కూలీలు, వ్యవసాయ రంగం కార్మికుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కృష్ణ,శేషుకుమార్ లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను తూర్పార బట్టారు.కేంద్రంలోని మోడి ప్రభుత్వం గ్లోబలైజేషన్ పేరుతో వ్యవసాయ రంగంలో పలు యంత్రాలను తీసుకొచ్చి వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు,పొలం పనులు లేకుండా చేస్తుందన్నారు.దీనిని ఏపి వ్యవసాయ కార్మికసంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ భూములని పంచాలని కోరారు.ఉపాధి హామి పనులకు బడ్జట్‌లో అధిక నిధులు కేటాయించాలన్నారు. ఉపాధి కూలీల దినసరి కూలీ వేతనం రూ.600లు అందించాలని,అలాగేఉపాధి కూలీల పనిదినాలను 100రోజుల నుండి 200రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రాముడు, మునిస్వామి, రవీంద్రనాధ రెడ్డి, తిమ్మప్ప, గుంటెప్ప, బోసు, రామకృష్ణ, అమీర్, దుర్గ, రామేశ్వరమ్మ, లలితమ్మ, పార్వతమ్మ, లక్ష్మీదేవి, లలితమ్మ, నీలావతి, అనురాదమ్మ, తిరుపతమ్మతదితరులు పాల్గొన్నరు.

ఆలూరు ఏపీడబ్ల్యూజే కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - చిప్పగిరి: ఎట్టకేలకు ఆలూరు ఏపీ యూడబ్ల్యూజే యూనియన్ ఎన్నికలు ఐజయు కార్యవర్గ సభ్యులు నాగరాజు, కర్నూలు జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ఆలూరు యూనియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు లోనే ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం అనంతరం ఎంపీడీవో కార్యాలయం నందు యు డబ్ల్యూ కమిటీ ఎన్నికను నిర్వహించడం జరిగింది. ఎన్నో నాటకీయ పరిణామాలు అనంతరం ఆలూరు ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొరకు ఓటింగ్ నిర్వహించగా వెంకటేష్ పై సురేష్ ఒక్క ఓటు తేడాతో విషయం సాధించారు. దీంతో ఆలూరు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులుగా సురేష్, ప్రధాన కార్యదర్శిగా చంద్రబాబు, ఉపాధ్యక్షులుగా తిమ్మప్ప, నాగరాజు, పెద్ద కాసిం, వీరుపాక్షి, గోపాల్ , సోమన్న సహాయకార్యదర్శులుగా నాగరాజుగౌడ్, శ్రీనివాసులు, గుత్తి నాగరాజుగౌడ్, రాజేష్, ధనియాలు, కార్యవర్గ సభ్యులుగా కిరణ్, ఉమాపతి, నారాయణస్వామి, నాగరాజు, గోపాల్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జర్నలిస్టులో కోటి, రాజేష్, స్వరూప్ కుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ అరాచకాలను ప్రతిఘటిద్దాం

విశాలాంధ్ర- పత్తికొండ: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రతిఘటిద్దామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కే.ఈ.శ్యాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక నాలుగు స్తంభాల కూడలిలో చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో టైలర్స్ అసోసియేషన్ సంఘం నాయకులు కూర్చున్నారు. ఈసందర్భంగా కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల పాలనా కాలంలో రాష్ట్రంలో రోజురోజుకీ అరాచకాలు పెట్రేగిపోతున్నాయని విమర్శించారు. అప్రజాస్వామికంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడును అరెస్టు చేయించి జైల్లో నిర్బంధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. చంద్రబాబును భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సి.జి. రాజశేఖర్, తమ పార్టీ శ్రేణులతో కలిసి సంఘీభావం తెలియజేశారు.

జయహో చంద్రయాన్ -3 పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త గద్వాల సోమన్న రచించిన 41వ పుస్తకం 'జయహో చంద్రయాన్-3' బాల గేయాల సంపుటి విశ్రాంత ఫారెస్ట్ అధికారి కృష్ణారెడ్డి, విశ్రాంత భూగర్భ శాఖ డైరెక్టర్ డాక్టర్ వి.డి. రాజగోపాల్, గంటా మనోహర్‌రెడ్డి మరియు విశ్రాంత వాణిజ్య పన్నుల అధికారి గందె సోమశంకర్ చేతుల మీదుగా ఆదివారం సికింద్రాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. పుస్తకాన్ని విశ్రాంత ఫారెస్ట్ అధికారి కృష్ణారెడ్డికి అంకితమిచ్చారు. అనంతరం బాలసాహిత్య వేత్త గద్వాల సోమన్నను వారి విశేష తెలుగు సాహితీ కృషికి గాను సగౌరవంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కవులు, ఉపాధ్యాయులు, కళాకారులు కేశవయ్య, ఆరెకటిక నాగేశ్వరరావు, రవీంద్రబాబు, శ్రీపాద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గద్వాల సోమన్నను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు అభినందించారు.

ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: అంధత్వాన్ని ఆత్మ విశ్వాసంతో జయించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా.శంకర్‌శర్మ సూచించారు.ఆదివారం కర్నూలులోని అక్షిత అందుల పాఠశాల విద్యార్థులకు ఆయన తనవంతు సహాయంగా నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ మనిషి పంచేంద్రియాలలో అందత్వమున్నవారు బాధపడాల్సిన అవసరం లేదని ,ఆత్మవిశ్వాసంతో దాన్ని జయించి అందరికీ ఆదర్శంగా నిలిచిన వారు ఎంతో మంది ఉన్నారని చెప్పారు. కంటి చూపులేని వారు సహజంగా బాధపడుతూ కనబడతారని, కానీ అక్షిత అందుల పాఠశాలలో అలాంటి భావం ఎవరిలోనూ కనిపించడం లేదని, అదివారి ఆత్మవిశ్వాసానికి నిదర్శనం అని చెప్పారు. భగవంతుడు అంధత్వం రూపంలో కొంత లోటు కల్పించినా, వారిలో జ్ఞాన నేత్రం రూపంలో ప్రపంచాన్ని చూడగలిగే శక్తి ప్రసాదించారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కంటి చూపు లేని వారిలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు బ్రెయిలీ లిపి ఎంతో ఉపయోగపడుతుందని, దానిద్వారా ఎంతోమంది ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడి ఇతరులకు సహాయం చేస్తున్నారని ఆయన చెప్పారు.అక్షిత అందుల పాఠశాల విద్యార్థులకు నెల రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశానని, భవిష్యత్తులో తన సహకారం కొనసాగుతుందని వివరించారు. యోగ, ధ్యానం వంటి అంశాలలో సాధన చేయించడం ద్వారా వీరిలో మరింత ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో అక్షిత అందుల పాఠశాల నిర్వాహకులు సుధాకర్, చంద్రకళలు పాల్గొన్నారు.

మంత్రి జయరాంకు మాతృవియోగం

విశాలాంధ్ర - చిప్పగిరి: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తల్లి యశోదమ్మ (79) ఆదివారం అనారోగ్యం మృతి చెందారు. దీంతో మంత్రి ఇంట విషాదం అలుముకొంది రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాంపల్లి యశోదమ్మ గుమ్మనూరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారు. మృతి చెందిన యశోదమ్మ మృతదేహానికి, ఆదోని మంత్రాలయం ఎమ్మెల్యేలు ప్రసాద్‌రెడ్డి, బాలనాగిరెడ్డి, ఆలూరు టీడీపీ మాజీ ఇంచార్జ్ వైకుంఠ మల్లికార్జున చౌదరి, చిప్పగిరి జెడ్పిటిసి సభ్యులు విరుపాక్షి, ఆలూరు నియోజకవర్గం లోని ఆయా మండలాల వైసీపీకన్వీనర్లు తోపాటు వివిధ పార్టీ రాజకీయ నాయకులు పూలమాలలు వేసి మంత్రి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మంత్రి జయరాంతల్లి యశోదమ్మ అంత్యక్రియలను మంత్రి స్వగ్రామమైన గుమ్మనూరు గ్రామమునందు నిర్వహించారు.

ఆలూరు : మంత్రి గుమ్మనూరు జయరాం ఇంట విషాదం చోటుచేసుకుంది.ఆదివారం ఉదయం ఆలూరులో ఆయన మాతృమూర్తి శారదమ్మ(79) అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. గతంలో గుమ్మనూరు గ్రామ సర్పంచ్ గా సేవలందించారు. ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండలం వారి స్వగ్రామమైన గుమ్మనూరులోని వారి సొంత పొలంలో అంత్యక్రియలు నిర్వహించారు. గుమ్మనూరు జయరాం కుటుంబం శోక సంద్రంలో మునిగింది. మంత్రి మాతృమూర్తి శారదమ్మ మృతి వార్త తెలుసుకొన్న జిల్లా, తాలూకా, మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తులు, అభిమానులు పెద్దయెత్తున తరలివచ్చి మృత దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా..

విశాలాంధ్ర- పెద్దకడబూరు : ఏపీ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో 2023 గాను ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్థానిక రెయిన్‌బో పాఠశాలలో పని చేస్తున్న వెంకట ప్రసాద్‌కు లభించింది. ఆదివారం కర్నూలులో ఇండస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును వెంకట ప్రసాద్ అందుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి, తోటి ఉపాధ్యాయు లు అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర- పత్తికొండ: సీఎం సహాయ నిధి కింద మంజూరైన నాలుగు లక్షల రూపాయల చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చేతుల మీదుగా బాధితులకు పంపిణీ చేశారు. రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన మాదిగ శ్రీదేవికి రెండు లక్షల రూపాయలు, రోడ్డు ప్రమాదంలో నలక దొడ్డి గ్రామానికి చెందిన బోయ ఆదిలక్ష్మికి రెండు లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు. సకాలంలో స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బాబు రెడ్డి, గుజ్జుల కృష్ణ, ఎంపీటీసీ నెట్టికల్, బనగాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం కొరకు కలిసికట్టుగా పోరాడుదాం

విశాలాంధ్ర- సి.బెళగల్ : గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం కొరకు పార్టీలకతీతంగా కలిసికట్టుగా పోరాడుదామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్ రసూల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లో జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్ రసూల్, కోడుమూరు సీపీఐ మండల కార్యదర్శి బి రాజు, వ్య.కా.స. నియోజకవర్గ కార్యదర్శి శేషు కుమార్, సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జె మోహన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆకుపోగు ప్రభాకర్, సి బెళగల్ మండల కన్వీనర్ గోవింద్‌గౌడ్, గూడూరు మండల కన్వీనర్ గజేంద్ర గోపాల్, తెలుగు యువత అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్,ఓబీసీ నియోజకవర్గ కార్యదర్శి తిరుపాల్, ముస్లిం మైనార్టీ నాయకుడు దూద్‌వలి, సి.బెళగల్ మాజీ సర్పంచ్ మునెప్ప, సి బెళగల్ ఏఐటీయూసీ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు శేషు, పక్కిరన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలోని రైతులందరికీ ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎంతో ప్రాముఖ్యతగల ప్రాజెక్టని ఎలాంటిఅడ్డంకులు లేవని ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని కోరారు. కర్నూలు జిల్లాలో ఎలాంటి నీటి వసతుల్లేక ప్రజలు తాగు, సాగునీటి కోసం అనేక అవస్థలు పడుతున్నారన్నారు.తుంగభద్ర నది మీదే జిల్లా ప్రజలు రైతులు ఆధారపడి ఉన్నారని గుర్తు చేశారు. జిల్లాను రెండు జిల్లాలుగా విడగొట్టడం వల్ల ఎంతో ప్రాముఖ్యత చెందినటువంటి పుణ్యక్షేత్రాలు, ప్రాజెక్టులు అన్నీ కూడా నంద్యాల జిల్లాకు వెళ్లిపోయాయని కర్నూలు జిల్లాకు ఎటువంటి సదుపాయం లేకపోవడంతో రైతులు, ప్రజలు, కూలీలు అందరు కూడా భయాందోళనకు గురవుతున్నారన్నారు.చంద్రబాబుహయాంలో ఉమ్మడి రాష్ట్రంలో గుండ్రేవుల ప్రాజెక్టుపై అవగాహన ఏర్పడిందని, ప్రాజెక్టు నిర్మాణం చేపడితే తెలంగాణ,ఆంధ్ర ప్రజలందరూ కూడా సస్యశ్యామలమవురని ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కొరకు తెలుగుదేశం పార్టీ తరఫున పూర్తి సహకారం అంది స్తామని వారు అన్నారు. గుండ్రేవుల నిర్మాణానికి పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. సి.బెళగల్ టీడీపీ మండల కన్వీనర్ గోవిందగౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే సి.బెళగల్ ప్రాంతంలో చాలామంది రైతులు, కూలీలు వలసలు వెళ్లారని ప్రతిసారి మా ప్రాంతంలో గ్రామాలకు గ్రామాలే ఖాళీలు అవుతున్నా.. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి దశలవారీగా జరిపే పోరాటాలలో అందరూ కలిసికట్టుగా పాల్గొని ప్రాజెక్టు సాధనకు కృషి చేస్తామని ముక్త కంఠంతో వారు నినదించారు.

మహారాజశ్రీ కర్నూలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S. No.24/2023

ఎం.అన్వర్ ఖాతూన్ వగైరా - వాదులు
(ఎదురి)
సుహైల్ అహ్మద్ షేక్ వగైరా - ప్రతివాదులు
1వ ప్రతివాదికి దావా సమన్లు
(1).సుహైల్ అహ్మద్ షేక్, తండ్రి లేట్ నూర్జహాన్ ఇంటి నం.14-1-49 చాకలి గేరి, ఖడక్‌పూరా, కర్నూలు.

పై నెంబరు దావాలో వాదులు దావా షెడ్యూలు దాఖలా ఆస్తిలో 1 నుండి 4 ప్రతివాదులు గానీ, వారి తరఫున మనుషులు గానీ, ప్రవేశించకుండా వాదుల యొక్క హక్కుకు భంగము కలిగించకుండా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఉత్తర్వు ఇప్పించమని (2) 26-12-2022 వ తేదీన ప్రతివాదులు డాక్యుమెంటు నంబరు 19672/2021 కర్నూలు సబ్ రిజిస్టార్ ఆఫీసులో నమోదుకాబడిన రిజిస్టరు దస్తావేజు రద్దు చేయమని మరియు కోర్టు ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేశారు. ఇందులో 1వ ప్రతివాది అయిన నీకు అక్షేపణ ఉన్నా 21-11-2023వ తేదీ పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు : The lands situated to Nidzur village, kurnool mandal &district. within the sub^regn and regn District of kurnool as follows :
Sy No.192-C4 to and Extent of Ac.0.57 cents. Sy No.193 to an extent of Ac.2.36 Cents Sy.No.194 to an Extent of Ac.2.36 cents Sy.No.195/1 to an Extent of Ac.1.06 cents and Sy.No.195/2 to an Extent of Ac.0.95 cents total Extent Ac.7.19 Cents.
Having Common Boundaries :
East : Remaining lands in total lands in the above survey members. West Land n Sy.No.191.North Land in Sy.No.191 and others land. South : Kurnool to Sunkesula Road.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

ఎ.వెంకటరెడ్డి, ఎస్.గోవర్ధనరెడ్డి, వాదులపరం
అడ్వకేట్లు, కర్నూలు

మహారాజశ్రీ కర్నూలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.A. 145/2023 IN O.S. No.24/2023

ఎం.అన్వర్ ఖాతూన్ వగైరా - వాదులు
(ఎదురి)
సుహైల్ అహ్మద్ షేక్ వగైరా - ప్రతివాదులు
1వ ప్రతివాదికి /రెస్పాండెంటుకు నోటీసులు
(1).సుహైల్ అహ్మద్ షేక్, తండ్రి లేట్ నూర్జహాన్ ఇంటి)
నం.14-1-49 చాకలి గేరి, ఖడక్‌పూరా, కర్నూలు

పై నెంబరు దావాలో వాదులు దావా షెడ్యూలు దాఖలా ఆస్తిలో 1 నుండి 4 ప్రతివాదులు గానీ, వారి తరఫున మనుషులు గానీ, ప్రవేశించకుండా వాదుల యొక్క హక్కుకు భంగము కలిగించకుండా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఉత్తర్వు ఇప్పించమని (2) 26-12-2022 వ తేదీన ప్రతివాదులు డాక్యుమెంటు నంబరు 19672/2021 కర్నూలు సబ్ రిజిస్టార్ ఆఫీసులో నమోదుకాబడిన రిజిస్టరు దస్తావేజు రద్దు చేయమని దావా దాఖలు చేస్తూ 1 నుంచి 4 ప్రతివాదులు /రెస్పాండెంట్లు దావా షెడ్యూలు ఆస్తిలో రెస్పాండెంట్లు గాని వారి తరఫున మనుషులు గానీ ప్రవేశించకుండా యాడ్ ఇంటీరిమ్ ఇంజక్షన్ ఉత్తర్వు ఇప్పించమని కోరుతూ అర్జీ దాఖలు చేసినారు. ఇందులో ఒకటవ ప్రతివాది/ రెస్పాండెంటు అయిన నీకు అక్షేపణ ఉన్నా 21-11-2023వ తేదీ పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు : The lands situated to Nidzur village, kurnool Mandal &District. within the sub^regn and regn District of kurnool as follows :
Sy No.192-C4 to and Extent of Ac.0.57 cents. Sy No.193 to an extent of Ac.2.36 Cents Sy.No.194 to an Extent of Ac.2.36 cents Sy.No.195/1 to an Extent of Ac.1.06 cents and Sy.No.195/2 to an Extent of Ac.0.95 cents total Extent Ac.7.19 Cents.
Having Common Boundaries :
East : Remaining lands in total lands in the above survey members. West Land n Sy.No.191.North Land in Sy.No.191 and others land. South : Kurnool to Sunkesula Road.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

ఎ.వెంకటరెడ్డి, ఎస్.గోవర్ధనరెడ్డి, వాదులపరం
అడ్వకేట్లు, కర్నూలు

మహారాజశ్రీ కర్నూలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.A. 140/2023 IN O.S. No.24/2023

ఎం.అన్వర్ ఖాతూన్ వగైరా - వాదులు
(ఎదురి)
సుహైల్ అహ్మద్ షేక్ వగైరా - ప్రతివాదులు
1వ ప్రతివాదికి /రెస్పాండెంటుకు నోటీసులు
(1).సుహైల్ అహ్మద్ షేక్, తండ్రి లేట్ నూర్జహాన్ ఇంటి)
నం.14-1-49 చాకలి గేరి, ఖడక్‌పూరా, కర్నూలు

పై నెంబరు దావాలో వాదులు దావా షెడ్యూలు దాఖలా ఆస్తిలో 1 నుండి 4 ప్రతివాదులు గానీ, వారి తరఫున మనుషులు గానీ, ప్రవేశించకుండా వాదుల యొక్క హక్కుకు భంగము కలిగించకుండా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఉత్తర్వు ఇప్పించమని (2) 26-12-2022 వ తేదీన ప్రతివాదులు డాక్యుమెంటు నంబరు 19672/2021 కర్నూలు సబ్ రిజిస్టార్ ఆఫీసులో నమోదుకాబడిన రిజిస్టరు దస్తావేజు రద్దు చేయమని దావా దాఖలు చేస్తూ 1 నుంచి 4 ప్రతివాదులు /రెస్పాండెంట్లు దావా షెడ్యూలు ఆస్తిలో రెస్పాండెంట్లు గాని వారి తరఫున మనుషులు గానీ ప్రవేశించకుండా యాడ్ ఇంటీరిమ్ ఇంజక్షన్ ఉత్తర్వు ఇప్పించమని కోరుతూ అర్జీ దాఖలు చేసినారు. ఇందులో ఒకటవ ప్రతివాది/ రెస్పాండెంటు అయిన నీకు అక్షేపణ ఉన్నా 21-11-2023వ తేదీ పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు : The lands situated to nidzur village, kurnool Mandal &District. within the sub^regn and regn District of kurnool as follows :
Sy No.192-C4 to and Extent of Ac.0.57 cents. Sy No.193 to an extent of Ac.2.36 Cents Sy.No.194 to an Extent of Ac.2.25 cents Sy.No.195/1 to an Extent of Ac.1.06 cents and Sy.No.195/2 to an Extent of Ac.0.95 cents total Extent Ac.7.19 Cents.
Having Common Boundaries :
East : Remaining lands in total lands in the above survey members. West Land n Sy.No.191.North Land in Sy.No.191 and others land. South : Kurnool to Sunkesula Road.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

ఎ.వెంకటరెడ్డి, ఎస్.గోవర్ధనరెడ్డి, వాదులపరం
అడ్వకేట్లు, కర్నూలు